క్లుప్తంగా

పశు ఔషధ బ్యాంకుకు రూ.20వేల విరాళం



డాక్టర్ పెంటయ్యకు విరాళం అందజేస్తున్న నటరాజ్

కోదాడరూరల్ : కోదాడ ప్రాంతీయ పశువైద్య శాలలో ఏర్పాటు చేసిన పశు ఔషధ బ్యాంకుకు శ్రీసాయినందిని వెటర్నరీ మెడికల్ షాప్ యజమాని చల్లా నటరాజ్ తన తండ్రి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం రూ.20వేల విరాళాన్ని మంగళవారం వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంటయ్య మాట్లాడుతూ.. ఈ రూ.20 వేలతో లివర్ టానిక్ తీసుకొచ్చి పశు పోషకులకు అందజేస్తామని తెలిపారు. నటరాజ్‌ను వైద్యశాల సిబ్బంది అభినందించారు.

హ్యాపీ లైఫ్ పుస్తకం ఆవిష్కరణ



హ్యాపీలైఫ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత టి.వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత విజయార్కెతో కలిసి రచించిన హ్యాపీ లైఫ్ (తెలుగులో మీ ఆనందం .. మీచేతుల్లో) అనే ఇంగ్లిష్ పుస్తకాన్ని మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకంలో సంతోషకరమైన జీవితానికి ఉపయోగపడే ఎన్నో అంశాలను పొందుపరిచినట్లు తెలిపారు.

కృష్ణకుమారి సేవలు మరువలేనివి



కృష్ణకుమారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గుజ్జా దీపిక, తదితరులు

కోదాడరూరల్ : కోదాడ మండల అభివృద్ధికి మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు దివంగత మందలపు కృష్ణకుమారి చేసిన సేవలు మరువలేనివని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని తమ్మరలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో కృష్ణకుమారి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సామినేని ప్రమీల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండీ. మహబూబ్‌జానీ, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, మల్లెల రాణిబ్రహ్మయ్య, కొ ణతం ఉమ, బాణాల కవిత, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు సేవా భావం కలిగి ఉండాలి

నడిగూడెం : విద్యార్థులు సేవా భావం కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీయట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం జాతీయ సేవా పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జానిపాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికుల కష్టాలు తీర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదుట సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఐ చలికంటి నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సుధాకర్ రెడ్డి, కనకయ్య, వెంకటరెడ్డి, గోవిందు, ఆంజనేయులు, సైదులు, ఈశ్వరచారి, కోటయ్య, సాహెబ్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ కోరారు. మంగళవారం నేరేడుచర్లలోని అరిబండి భవనంలో జరిగిన సంఘం 3వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు చీకటి చట్టాలను రద్దు చేయాలన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు పారేపల్లి శేఖర్‌రావు, మండల అధ్యక్షుడు యారవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తార్, కోశాధికారి రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్, నీలా రామ్మూర్తి తదితరులున్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

హుజూర్‌నగర్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ శ్రీను, లక్ష్మణ్, వి.కృష్ణ, ఎస్.చందు, వి.నాగరాజు, జి.అనిల్, పి.శివశంకర్, పి.రూపాచారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని తహసీల్దార్ సురగి సైదులు, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం నేరేడుచర్లలో ప్రభుత్వం తరఫున మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు.

మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన..

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సూర్యాపేటకు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు,



హుజూర్‌నగర్ : మట్టి వినాయక విగ్రహాల పంపిణీని ప్రారంభిస్తున్న సీఐ చరమందరాజు

నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్, జంపాల వెంకన్న, వెంకటేశ్వర్లు, విద్యార్థులు ఉన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం

కోదాడరూరల్ : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసం వద్ద 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తిపిరిశెట్టి రాజు, ఖాజాగౌడ్, వంటిపులి రమా .శ్రీనివాస్, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, మేకపోతుల సత్యనారాయణ, గంధం పాండు, రమేష్,



మేళ్లచెరువులో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న అధికారులు

పారా వెంకటేశ్వరరావు, మల్లు నాగిరెడ్డి, విజయ, చామర్తి బ్రహ్మం తదితరులు ఉన్నారు.

మట్టి విగ్రహాలు పంపిణీ

నడిగూడెం : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా మంగళవారం ఎంపీటీసీ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ ఓరుగంటి పురుషోత్తం సహకారంతో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు, మండల యువమోర్చా అధ్యక్షుడు చెన్నకేశ గోపాలకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

దేవాదాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో..

మేళ్లచెరువు : వినాయక చవితిని పురస్కరించుకొని

పర్యావరణాన్ని కాపాడుదాం



మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో స్కూల్ ఎర్త్ క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో పలువురు పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. మట్టి విగ్రహాలను పూజించిపర్యావరణాన్ని కాపాడుదామని అన్నారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు మండల కేంద్రంలో మంగళవారం దేవాదాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంభులింగేశ్వరస్వామి ఆలయ ఈఓ శంభిరెడ్డి, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ జానకిరామిరెడ్డి, మండల విద్యాధికారి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ గోపి, ఉపాధ్యాయులు నారపరెడ్డి, విష్ణువర్ధన్ శర్మ, దేవాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెం మండల కేంద్రంలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను తహసీల్దార్ సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



నడిగూడెం : మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు వీరబాబు



కోదాడరూరల్ : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ బాబు దంపతులు



నేరేడుచర్ల : మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సైదులు, కమిషనర్ అశోక్‌రెడ్డి

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నడిగూడెం : ఈ నెల 27 నుంచి నిర్వహించబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ గందమళ్ల అజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గణేష్ మండపాలను విద్యుత్ తీగల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏర్పాటు చేసుకోవద్దని సూచించారు. మండపాల నిర్మాణంలో ఇనుపపైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలని తెలిపారు. విద్యుత్ ఏర్పాటులో, ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని తెలిపారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ



పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామికి మంగళవారం 108 తమలపాకులచే ఆకుపూజ చేశారు. ఈ సందర్భంగా స్వామికి పంచామత అభిషేకం చేసి గంధ సింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళం, పులిహోర, వడమాల, ప్రసాద నివేదన గావించారు. స్వామివారికి పూలదండలతో అలంకరణ, నీరాజన మంత్రపుష్పం, అనంతరం పూజారులు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ రాధికఅరుణ్‌కుమార్, ఆలయ చైర్మన్ గురవయ్య, ఈఓ లక్ష్మణరావు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

హుజూర్‌నగర్ : భారతరత్న అవార్డు గ్రహీత మదర్ థెరిస్సా జయంతి వేడుకలను మంగళవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు, ట్రస్ట్ సభ్యులు పి.నరసింహారావు, కె.రాజా, బి.నాగేశ్వరరావు, కె.ప్రవీణ్, హన్ను, చిట్టి, మహేష్, గోపి, రాజేష్, నాగుల్, మీరా, జయరాజు, జయమ్మ, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో మదర్ థెరిస్సా జయంతి

మఠంపల్లి: మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా జయంతి వేడుకలను శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శుభోదయ యువజన సంఘం భవనం ఆవరణలో గల మదర్ థెరిస్సా విగ్రహానికి శుభవార్త



మఠంపల్లిలో మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఫాదర్, క్రైస్తవులు

చర్చి ఫాదర్ అశోక్, క్రైస్తవులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదూరి కిషోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, ఆదూ రి లూర్దుమారెడ్డి, తిరుమలరెడ్డి, బాలరెడ్డి, గాయం సెబాస్టియన్‌రెడ్డి, ఏరువ శేఖర్‌రెడ్డి, ఆంతోనిమేరి, విజయమేరి, ప్రకాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దాడులను ఖండిస్తూ విధుల బహిష్కరణ



విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని పలువురు న్యాయవాదులు కోరారు. న్యాయవాదులపై తరుచూ జరుగుతున్న భౌతికదాడులను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తన్నీరు శ్రీకాంత్‌పై దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్య అని అన్నారు. అనంతరం తమ విధుల బహిష్కరణకు సహకరించాలని అభ్యర్థిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాస రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కోదాడ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముల్కలపల్లి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ పరిధిలోని 9వ వార్డులో సీపీఎం ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలుపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తి కావచ్చినా హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, దోమల బెడదతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలు, వెంకటేశ్వరరావు, దాసరి శ్రీను, ఇటుకాల వెంకన్న, రమేష్, శిరీష, విజయ, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి సర్వే

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించి మాట్లాడారు. ఇందిరమ్మ కాలనీలో 600 మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గుండు సైదులు, నరేష్ సాంబయ్య, నరసింహ, సీతయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

చిలుకూరు : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చిలుకూరు తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పారెల్లి మహేష్, కొండా శ్రీను, నాయకులు తిపిరిశెట్టి బసవయ్య, మోదుగు శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, మీసాల మట్టయ్య, నరసింహవర్మ, సతీష్, కొడారు, రాము, సైదులు, మేకపోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను నిరోధించాలి

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గిరిజన తండాల్లో గంజాయి, హుక్కా తదితర మత్తు పదార్థాలను సేవించి యువత తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలను నిరోధించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటశివయాదవ్ కోరారు. ఈమేరకు మంగళవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి పోలీసులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు శివాజీనాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు తుంగం వీరయ్య, బాలునాయక్, గుండా కోటేశ్వరరావు, గుండెపంగు కొండలు, బొబ్బా వీరారెడ్డి, ముడావత్ స్వామి, సైదానాయక్, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

హామీలు విస్మరించిన ప్రభుత్వం

పాలకవీడు : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని బీజేపీ మండల అధ్యక్షుడు నరినాయక్ అన్నారు. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పాలకవీడు తహసీల్దార్ కమలాకర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. నరినాయక్ మాట్లాడుతూ.. భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, విద్యుత్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. అర్హుందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నాయకులు ఉపేంద్రచారి, విజయభాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



వసతిగృహంలో వంట సరుకులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శిరీష

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల వసతిగృహాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి శిరీష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, ఫుడ్ క్వాలిటీ, భోజనం తయారీ పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో స్టాఫ్ రిజిస్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

వనమహోత్సవంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్, ఏపీఓ శైలజ, ఎంపీఓ నరేష్, పంచాయతీరాజ్ ఏఈ వసంత, ఉపాధి హామీ టీఏ రాంబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు

హుజూర్‌నగర్ : నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. హుజూర్‌నగర్‌లో రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ మంగళవారం ముగిసాయి. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14, 17 ఏళ్ల లోపు బాలబాలికలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, రవి, సుధీర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, మైసయ్య, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

మునగాల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ కుంటల రమేష్‌దీనదయాళ్ కోరారు. మంగళవారం మండలంలోని తాడువాయి గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్ల ముందు మురుగు నీరు నిల్వకుండా ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంత నిర్మాణానికి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.ఆరు వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని తీర్మాణించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, ఎంపీఓ నరేష్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గగులోతు వసంత, ఏపీఓ శైలజ, ఉపాధి హామీ పథకం టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి రామునాయక్, గ్రామపెద్దలు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, భద్రంరాజు కృష్ణప్రసాద్, మాతంగి బసవయ్య, మాలొతు మహేష్‌నాయిక్, జిల్లేపల్లి అరుణప్రసాద్, కోల ఉపేందర్, కోల ఆంజనేయులు, మునుకుంట్ల శ్రీను, కోల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల రాము మృతి బాధాకరం

మోతె : మండలంలోని విభళాపురం గ్రామంలో నిమ్మల శ్రీను కుమారుడు నిమ్మల రాము ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం గ్రామంలో నిమ్మల రాము చిత్రపటానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాము కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాము మృతి బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, ఎస్‌కే జానీపాష, మైనంపాటి శ్రీనివాసరెడ్డి, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, వీరస్వామి, రామ్మూర్తి, పడిశాల వెంకటేష్, అంజయ్య, నాయిని వెంకన్న, మహేష్, లక్ష్మణ్, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

టీఎల్ఎంతో విద్యాబోధన సులభం

చిలుకూరు : టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం)తో విద్యార్థులకు బోధించడం సులభమని ఎంఈఓ గురవయ్య అన్నారు. మంగళవారం చిలుకూరు ఎంఈఓ కార్యాలయంలో మండల స్థాయిలో నిర్వహించిన టీఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ మేళాలో ప్రదర్శించిన 10 పది ఉత్తమ బోధనోపకరణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో టీఎల్ఎం మేళా

మునగాల : బోధనోపకరణాలతో విద్యాబోధన చేస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఆయన పాల్గొని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనోపకరణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.సరిత, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎం.రవికుమార్, ఎం.శోభన్‌బాబు, నర్సిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఆర్.వెంకటేశ్వర్లు, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపిక

మునగాలలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో జగన్నాథపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన మెటీరియల్ జిల్లా స్థాయికి ఎంపికై నట్లు ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్



మునగాల : టీఎల్ఎం మేళాలో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

బాబు తెలిపారు. తెలుగు విభాగంలో రెండవ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భరత్‌బాబును తహసీల్దార్ సరిత, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు అభినందించారు.

మేళ్లచెరువు, చింతలపాలెంలో..

మేళ్లచెరువు : మేళ్లచెరువులోని ఎమ్మార్సీ భవనం, చింతలపాలెం మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ.. మేళాలో మేళ్లచెరువు మండలంలో 19 ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను ప్రదర్శించగా అందులో 10 ఉత్తమ ఉపకరణాలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కాకుమాను వెంకటరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, పాతిమా భేగం, జాఫర్, రవీందర్‌రావు, ఉపేందర్ నారపరెడ్డి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

మఠంపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్ మంగళవారం కోరారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, సన్న, చిన్నకారు (5ఎకరాల లోపు) రైతులకు 50శాతం సబ్సిడీ, మిగిలిన రైతులకు 40 శాతం సబ్సిడీపై పనిముట్లు అందజేయనున్నట్లు తెలిపారు. చేతితో లేదా బ్యాటరీతో మందు కొట్టే పంపులు 156, తైవాన్ స్ప్రేయర్లు 24, రోటోవేటర్లు 7, సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్ 2, డిస్క్‌హారో కల్టివేటర్ 11, పవర్‌వీడర్ 1, బ్రష్‌కట్టర్ 1, పవర్‌టిల్లర్ 1, మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం 1, గడ్డి కట్టే యంత్రాలు- 3 మఠంపల్లి మండలానికి మంజూరయ్యారని తెలిపారు. కావాల్సిన రైతులు సెప్టెంబర్ 6వ తేదీలోపు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మేళ్లచెరువు : వ్యవసాయ పనిముట్లను రైతులకు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై అందించనున్నట్లు మండల వ్యవసాయాధికారి శశాంక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారంతో పాటు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ జీరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో సెప్టెంబర్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పాలకవీడు : వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందిస్తున్నట్లు ఏఓ కళ్యాణచక్రవర్తి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై అందజేసే పరికరాల జాబితాను ప్రకటించారు. పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, రోటావేటర్లు, సీడ్, ఫర్టిలైజర్ డ్రిల్లర్లు, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్, గడ్డి కట్టే యంత్రం, కల్టివేటర్లు, దమ్ముచక్రాలు, పొలం గట్లు చెక్కే యంత్రాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సెప్టెంబర్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

మోతె : రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేయనున్నట్లు మంగళవారం ఏఓ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్న, సన్నకారు (5 ఎకరాల లోపు) రైతులకు 50 శాతం సబ్సిడీ, 5 ఎకరాలకు పైగా ఉన్న పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. మోతె మండలానికి సబ్సిడీపై బ్యాటరీ లేదా చేతి పంపులు -182, తైవాన్ స్ప్రేయర్లు-27, రోటవేటర్లు-08, విత్తనాలు, ఎరువులు వేసే సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్-02, కల్టివేటర్లు, వీల్స్, డిస్క్ హీరోలు-12, ట్రాక్టర్లతో గట్లు, కాల్వలు చేసే బండ్ ఫర్మార్ పీటీఓ-01, నాన్ పీటీఓ 01, పవర్ డీడర్- 01, బ్రస్ కట్టర్లు- 02, పవర్ టిల్లర్లు -01, మొక్క జొన్న వలిచే మిషన్- 01, వరి గడ్డి కట్టే యంత్రాలు- 03 మంజూరయ్యాయని, పరికరాల కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

బెట్టింగ్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్ : డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మోహన్ బాబు అన్నారు. గంజాయి, డ్రగ్స్ అరికట్టాలి, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ వద్దు, మన ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వీరబాబు, నరేష్, రాము, అనిల్, శంకర్, సాయి, గోపి, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళి

హుజూర్‌నగర్ : మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం హుజూర్‌నగర్‌లో జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, సుజాత, లక్ష్మమ్మ, పుల్లమ్మ, వెంకటమ్మ, సీతమ్మ, అరుణ, మంగమ్మ పాల్గొన్నారు.

దొంగల నుంచి చేపల చెరువును కాపాడాలి

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న ఊర చెరువును దొంగల బారి నుంచి కాపాడాలని ఆ చెరువు సొసైటీ సభ్యులు అధికారులను కోరారు. మంగళవారం జరిగిన సొసైటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. చెరువులో చేప పిల్లలను సొసైటీ ద్వారా పెంచుతున్నామని, చేపల కోసం కొందరు దొంగతనాలకు పాల్పడుతున్నారని, మత్స్యకారులకు, చెరువుకు రక్షణ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంజమూరి వెంకటయ్య, మట్టయ్య, నాగయ్య, లచ్చయ్య, సోమయ్య, సురేష్, శ్రీను, చంద్రయ్య, జాన్, నాగయ్య, మధు, సతీష్, శ్రవణ్, సైదులు, భిక్షం, నాగేశ్వర్‌రావు, సతీష్, నరేష్ తదితరులు ఉన్నారు.

రజక ఫెడరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయించాలి

నేరేడుచర్ల : రజక ఫెడరేషన్‌కు బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లు కేటాయించడంతో పాటు ఫెడరేషన్ చైర్మన్‌ను నియమించాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సీపీఎం పోరుబాటను జయప్రదం చేయాలి

మోతె : ప్రజా సమస్యలపై ఆగస్టు 27 నుంచి 31 వరకు మండల వ్యాప్తంగా నిర్వహించబోయే సీపీఎం పోరుబాటను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొక్కిరేణి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లయ్య, మల్లయ్య, లింగయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.